www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 19 డిసెంబర్ 2023

22న పార్టీలకతీతంగా సమ్మేళనం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

అమలాపురం మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవం చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. టి.కొత్తపల్లిలోని బొంతు శ్రీరాములు నివాసం వద్ద సోమవారం దళిత నాయకులు సమావేశం నివహించారు. ఈ నెల 22న అల్లవరం మండలం, కోడూరుపాడు, వై.జంక్షన్ వద్ద ఆత్మీయ కలయిక నిర్వహిస్తారని, ఐ.పోలవరం మండలం నుంచి అధిక సంఖ్యలో హర్ష కుమార్ అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దుక్కిపాటి సత్యనారాయణ, వడ్డి శ్యామ్‌ప్రసాద్, మట్టా రాహుల్, మెండి కృష్ణబాబు, కాశి మూర్తి, కమిడి గంగాధర్, దోనిపాటి సాగర్ పాల్గొన్నారు.

దాళ్వా పంటకు రైతులు సన్నద్ధం

- ముమ్మరంగా దమ్ములు
- విత్తనాల వెదజల్లు ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

తొలకరి పంట పూర్తయిన చివర్లో తుపాను తాకిడికి గురైనప్పటికీ వెంటనే తేరుకొని దాళ్వా పంటకు రైతులు సన్నద్ధం అయ్యారు. ఈ మేరకు రామచంద్రపురం మండలంలో పలు గ్రామాల్లో రబీ పంటకు రైతులు దమ్ములు ప్రారంభించారు. ప్రతి ఏటా గోదావరి ప్రాంతాల రైతులు తొలకరి పంట కంటే దాళ్వా పంటకు అధిక ప్రాధాన్యతనిస్తారు. తొలకరిలో వాతావరణం భారీ వర్షాలు తుపానులతో రైతులకు అంత అనుకూలించదు. దీంతో తొలకరిలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకునేందుకు వాతావరణం పొడిగా వరి పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రధానంగా అధిక పెట్టుబడులు పెట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తారు. రబీ పంటకు ఎకరాకు 60, 70 బస్తాలు పండే విధంగా రైతులు నిరంతరం శ్రమిస్తారు. ప్రకతిపై ఆధారపడిన వ్యవసాయం దాళ్వాలో అధిక పంటలు పండించి నష్టాన్ని పూడ్చుకునేందుకు రైతులు అధిక పెట్టుబడులు పెట్టడానికి వెనుకాడరు. ప్రస్తుతం రామచంద్రపురం మండలంలో 400 ఎకరాల్లో ఇప్పటికే రైతులు విత్తనాలు వెదజల్లుకున్నారు. మరోవైపు వ్యవసాయ అధికారులు రైతులను విత్తనాలు వెదజల్లు కునేందుకు ప్రోత్సహిస్తున్నారు. వెదజల్లుకోవడం వల్ల సమయం ఆదా అవడమే కాకుండా కూలి పనులు ఖర్చులు కలిసొచ్చే అవకాశం ఉంది. వెదజల్లుకునే వరిచేలకు కాలిబాటలు వదలడం నీరు వథా కాకుండా చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. డిసెంబర్ నెలాఖరులోగా రైతులు విత్తనాలు వెదజల్లుకోవడం పూర్తి చేయాలని, మార్చి నెలాఖరులోగా దాళ్వా పంటలు పూర్తి చేసుకునేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మార్చి నెలాఖరులోగా పంటలకు పూర్తిగా సాగునీరు అందే అవకాశం ఉండడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి, ఏప్రిల్ నెలలో పంట చేతికి వచ్చే విధంగా సమాయత్తం అవుతున్నారు. వేగంగా చేతికొచ్చే వరి వంగడాలను ఉపయోగించాలని అధికారులు రైతులకు తెలియజేస్తున్నారు.

రబీ పంటకు విత్తనాలు వెదజల్లుతున్న రైతన్నలు

నారు మళ్లకు దుక్కి దున్నతున్న ట్రాక్టర్ డ్రైవర్

నరసింహమూర్తిని సన్మానిస్తున్న కళా వేదిక సభ్యులు

ఆలోచింపజేసిన 'కడలి కెరటాలు'

ప్రజాశక్తి-అమలాపురం

శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యాన సోమారం ప్రదర్శించిన ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి రచించిన 'కడలి కెరటాలు' నాటకం ఆహూతులను ఆకట్టుకుంది, ప్రేక్షకులను ఆలోచింపజేసింది. విదేశీ సంస్కృతితో మన తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలు ఎలా పతనవుతున్నాయో వాటిని తిరిగి ఎలా పునరుజ్జీవింపజేస్తుకోవాలి, రైతు సమస్యలు, నిరుద్యోగం, అవినీతి రుగ్మతను నాటికలో నర్సింహమూర్తి ప్రతిబింబించారని పలువురు ప్రశంసించారు. అనంతరం ఈ నాటకంలో పాత్రధారులు బివివి.సత్యనారాయణ, నల్లా నరసింహమూర్తి, కడలి సత్యనారాయణ, దొడ్డి సత్యవేణి, మాకే బాలార్జున సత్యనారాయణ, అద్దంకి అమరేశ్వర రావు, కె.వెంకటేశ్వరరావు, ఎం.రామును ఘనంగా సత్కరించారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ పాల్గొన్నారు.

స్పందనలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సమస్యల పట్ల క్రియాత్మకంగా స్పందించి సత్వరమే తగు పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబుతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అర్జీల పరిష్కార సరళిని మెరుగు పరచాలని సూచించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా నిర్దేశిత కాల వ్యవధిలో పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రతి జిల్లా స్థాయి అధికారి తమ లాగిన్‌కు వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. అర్జీదారుని సంతప్తి ధ్యేయంగా అర్జీలు పరిష్కరిస్తూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం పట్ల అర్జీదారుల్లో విశ్వసనీయతను పెంపొందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఒకసారి సమర్పించిన అర్జీ మరలా అదే అంశంపై పునరావతం కాకుండా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, జగనన్నకు చెబుదాం పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీరాణి డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, ఆర్‌డబ్లుఎస్ ఎస్ఇ సిహెచ్.కృష్ణారెడ్డి, సిపిఒ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి జివి.సత్యవాణి మార్కెటింగ్ శాఖ ఎడి కె.విశాలాక్షి, ఇరిగేషన్ ఇఇ బుల్లిరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

మైనార్టీ బిసిలకు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

బిసిల్లో మైనార్టీలను పట్టించుకునే నాయకులకే 2024 ఎన్నికల్లో సహకారం అందిస్తామని, లేకుంటే తామే ఒక అభ్యర్థిని నిలబెట్టుకుంటామని పలువురు బిసి నాయకులు హెచ్చరించారు. మండలంలోని జగన్నాయకుల పాలెంలో సోమవారం పోతాబత్తుల విజయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బిసి అంటే ఒకే కులం కాదని, సుమారుగా 23 బిసి కులాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ నియోజకవర్గంలో మైనారిటీ బిసిల నుంచి అసెంబ్లీకి ఎవరూ ప్రాతినిధ్యం వహించలేదన్నారు. ఇప్పటి వరకూ శెట్టిబలిజ, ఒసిలు మాత్రమే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. యాట్ల నాగేశ్వరరావు, కానీల వీరభద్రరావు, కొట్టువాడ హరిబాబు, వేమవరపు రాంబాబు, దాలిపర్తి భీమేశ్వరరావు, రేవాడి త్రిమూర్తులు, పాకలపాటి గోపి, సూదంశెట్టి గంగాధర్, యండమూరి సత్తిబాబు, కొండేపూడి రామకృష్ణ గౌడ్, షావుకారు శివయ్య, గొర్రెల శ్రీను, పి.శివరామ్, కె.వెంకటేశ్వరరావు, జివి.సోమరాజు, విజయ్ బ్రహ్మం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

సిఎం జగన్ పాలనలో స్విచ్ వేస్తే విద్యుత్ షాక్

ప్రజాశక్తి - అంబాజీపేట

జగన్మోహన్ రెడ్డి సిఎం అయిన నాలుగున్నరేళ్లలో నాలుగుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని స్విచ్ వేస్తే విద్యుత్ షాక్ కొడుతోందని టిడిపి నాయకులు విమర్శించారు.కొండేటి శ్రీనివాసరావు ఆద్వర్యంలో సోమవారం క్లస్టర్ ఇన్‌ఛార్జి డివివి.సత్యనారాయణ పర్యవేక్షణలో సోమవారం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పేదల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పబ్బినీడి రాంబాబు, డి.సురేష్ పాల్గొన్నారు.

సర్వే డేటా ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు - భూ రీ సర్వే నూతన కార్యాలయాన్ని కలెక్టర్ హిమాన్ష్ శుక్లా, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ సోమవారం ప్రారంభించారు. నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల అవరణలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయిలో చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్లో నిక్షిప్తమై ఉంటుందన్నారు. ఈ కేంద్రం నిర్వహణకు ప్రత్యేక శిక్షణ కలిగిన సిబ్బంది ఉన్నారని చెప్పారు. భూ రీసర్వే కు సంబంధించిన అన్ని వివరాలు ఇక్కడ లభిస్తాయన్నారు. అనంతరం ప్రాసెసింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను పరిశీలించారు. వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, ఆర్‌డిఒ జి.కేశవర్ధన్ రెడ్డి, సర్వే, భూ రికార్డుల శాఖ ఎడి కె.ప్రభాకర్, దాసరి సాయిబాబు పాల్గొన్నారు.

సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

ఇవిఎంలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఆలమూరు

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇవిఎంపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తహశీల్దారు ఐపి.శెట్టి అన్నారు. మండలంలోని మడికి పంచాయతీ వద్ద ఇవిఎం పనితీరుపై ప్రజలకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఇవిఎంకు పోటీలో నిలబడే అభ్యర్థుల గుర్తులతో కూడిన కీప్యాడ్ అనుసంధానమై ఉంటుందన్నారు. ఆ అభ్యర్థి గుర్తు చూసుకుని మీట నొక్కాలన్నారు. మీట నొక్కిన అనంతరం ప్రక్కనే ఉన్న స్క్రీన్ డిస్‌ప్లేపై చూసుకోవాలన్నారు. అభ్యర్థుల జాబితా 15 మంది కంటే ఎక్కువగా ఉన్న యెడల రెండవ జాబితాతో కూడిన మరో కీప్యాడ్ ఏర్పాటు చేస్తారన్నారు. పాలించే ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం మనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు జానకి రామయ్య, ఎఎంసి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఎన్.రాజేష్, విఆర్‌ఒలు సూర్యప్రకాశ్, జ్యోతి, సుదర్శనరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న తహశీల్దారు ఐపి.శెట్టి

అంగన్‌వాడీల సమ్మెకు విస్తృత మద్దతు

అంగన్‌వాడీలు జిల్లావ్యాప్తంగా చేపట్టిన సమ్మె సోమవారం పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సమ్మె 7వ రోజుకు చేరుకుంది.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు అన్నారు. సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సమస్యలు పరిష్కరించకుండా తాత్సారం చేస్తోందన్నారు. తక్షణం వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వందలాదిమంది అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్‌డికు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ట్రెజరర్ పి.అమూల్య, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.విజయ, కె.బేబీగంగారత్నం, నాయకులు రత్నకుమారి, పార్వతి, దైవకృప, ధనలక్ష్మి, మణిమాల, రుక్మిణి, పరిపూర్ణ, సుబ్బలక్ష్మి, శమంతకమణి పాల్గొన్నారు.

మామిడికుదురు తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో నోట్లో పచ్చగడ్డి పెట్టుకుని వినూతన్న రీతిలో నిరసన తెలిపారు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. సమస్య పరిష్కరించకుండా ఉద్యమాన్ని అణచి వేయాలనుకోవడం సరి కాదన్నారు.

ముమ్మిడివరం అంగన్‌వాడీ సమస్యల పట్ల ప్రభుత్వ బాధ్యతారాహిత్యం తగదని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విమర్శించారు. నగర పంచాయతీ పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులు, పేద వర్గాల పట్ల వైసిపి ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ఉందన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లతో తాళాలు పగులగొట్టించి, నిరంకుశ పోకడలను అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర్, నాయకులు దేవరపల్లి రాజేంద్రబాబు, పి.జగ్గప్పరాజు, వడ్డి నాగేశ్వరరావు, పి.ఉదయ భాస్కర వర్మ, కంచుస్తంబం సోనీ, ముషిణి శివ ప్రసాద్, గుబ్బల రవి, గోడి భాస్కరరావు, కొత్తూరు శ్రీనివాస్, కాశి అచ్యుత రామయ్య, దోనిపాటి విజయలక్ష్మి, రాయుడు గంగా భవాని తదితరులు మద్దతు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీలు తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు దుర్గా మహేశ్వరి, కార్యదర్శి జయలక్ష్మి, ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు తలుపులమ్మ, సుభాషిణి, శ్రీదేవి, సుబ్బలక్ష్మి, విజయ, అనంతలక్ష్మి, రమాదేవి, అరుణ పాల్గొన్నారు.

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కపిలేశ్వరపురం, మండపేట, రామచంద్రపురం, కె.గంగవరం మండలాల నుంచి పెద్ద ఎత్తున అంగన్వాడీలు ఆర్‌డిఒ కార్యాలయాన్ని ముట్టడించారు. పోలీసులు అంగన్వాడీలను గేటు బయట అడ్డుకున్నారు. దీంతో అంగన్వాడీలు గేటు బయట బైఠాయించి నినాదాలు చేశారు. జీతాలు పెంచాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఆర్‌డిఒ కార్యాలయం ముందు పడుకుని నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో డి.ఆదిలక్ష్మి, ఎం.దుర్గ, సిఐటియు నాయకులు నూకల బలరామ్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 500 మంది అంగన్వాడీలు ఈ ముట్టడిలో పాల్గొన్నారు.

ఐ.పోలవరం అంగన్వాడీలు సమ్మెలో ఉన్న పరిస్థితుల్లో కేంద్రాలను తెరిపించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా తాళాలను పగలగొట్టి తలుపులు తీసినా పిల్లలు, లబ్ధిదారులు రాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆదేశాలతో సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తాళాలు బద్దలు కొట్టి కొన్ని అంగన్వాడీ కేంద్రాలను తెరిచినప్పటికీ అవి వెలవెల బోతున్నాయి. గుత్తెనదీవి, గోగుల్లంక, బైరవపాలెం, పాతఇంజరం, ఎదుర్లంక, కొమరగిరి అంగన్వాడీ కేంద్రం తలుపులు బద్దలు కొట్టి తెరిచినప్పటికీ పిల్లలు, లబ్ధిదారులు రాలేదు.కేవలం మహిళా పోలీసులు మాత్రమే తలుపు తీసి కూర్చున్నారు.

కొత్తపేట నాలుగు మండలాల నుంచి సుమారు 500 మంది అంగన్వాడీలు ఆర్‌డిఒ ఆఫీసు నుంచి స్థానిక మండల పరిషత్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒ ఆఫీస్ సూపరింటెండెంట్ ఎస్ఒ.మాధురికి వినతిపత్రం ఇచ్చారు.

అంబాజీపేట అంగన్‌వాడీలకు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీరవెంకటసత్యనారాయణ మద్దతు తెలిపారు. సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.

ముమ్మిడివరంలో శిబిరంలో పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు

అమలాపురంలో..

రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద పడుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

లొల్లలో గడపగడకూ వైసిపి..

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని లొల్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అందుతున్న తీరు వివరించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివద్ధే ధ్యేయంగా పని చేస్తుందని, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పథకాలను ఇంటివద్దకే అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుండా అన్నపూర్ణ, జెడ్‌పిటిసి బోణం సాయిబాబా, కనుమూరి శ్రీనివాసరాజు, కొల్లి సామ్సన్, పరిపాలన అధికారి టివి.సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

సంచార వైద్యం అంటే ఏంటో... అనుకున్నా..! వైద్యం కోసం అన్ని చోట్లా తిరగాల్సి వస్తుందనుకోలేదు.. ఎక్కడా ఏం అందుబాటులో లేవురా..!!

ఆలమూరులో రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

కళాశాల భవనం నిర్మించాలని ధర్నా

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే నూతన భవనం నిర్మించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ డిమాండ్ చేశారు. కొత్తూరు సెంటర్‌లోని కాలేజీ ఎదురుగా ఆర్ అండ్ బి రోడ్డుపై సోమవారం విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. కాలేజీని ఆధునీకరించి తద్వారా విద్యార్థులు అడ్మిషన్‌లు పెరిగేలా చేయాలని, కాలేజీ సరిహద్దులు సర్వే చేయించి ఆక్రమణకు గురయిన ప్రాంతాన్ని కళాశాలకి అప్పచెప్పాలని, కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, విద్యార్థులకు ఆట స్థలం ఆడుకోవడానికి అనుకూలంగా తయారు చేయాలని, పిఇటి పోస్ట్ భర్తీ చేయాలని, కళాశాలలో సెషన్ విధానం రద్దు చేసి 9 నుంచి 4 వరకు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న స్వీపర్, వాచ్‌మాన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. వెంకట్, కుమార్, సాయి కుమార్, భాను కార్తిక్, సతీశ్, సందీప్, గణేష్, అంజలి, లావణ్య పాల్గొన్నారు.

నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

పేదలు ఎవరూ వైద్యం నిమిత్తం అప్పుల పాలు కారాదనే ఉద్దేశంతో వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథక పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచుతూ సువర్ణ అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని కలెక్టర్ హి మాన్షు శుక్లా పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి 26 జిల్లాల కలెక్టర్లు, ఆరోగ్య సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నూతనంగా రూపొందించిన ఫీచర్స్‌తో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, 2024 జనవరి ఒకటో తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గతంలో రూ.ఐదు లక్షలు ఉండే ఈ పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం మానవతా దక్పథంతో రూ.25 లక్షల వరకు పెంచిందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై పరిమితి లేదని తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఒక ఏడాది కాలంలో రూ.25 లక్షల వరకు వైద్య సేవలు వరకు వైద్య సేవలు పొందవచ్చన్నారు. వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలను ప్రవేశపెట్టిందని చెప్పారు. ప్రతి ఇంటికీ ఆరోగ్య సేవలు అందేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తోందన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఎఎన్ఎంలు సిబ్బందితో రెండు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికీ వెళ్లి కొత్త ఫీచర్స్‌తో ఉన్న స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను సరఫరా చేసి, ఆరోగ్యశ్రీ యాప్, దిశ యాప్‌లను మహిళా పోలీసుల ద్వారా డౌన్లోడ్ చేయించాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి అన్న అంశంపై ఆడియో విజువల్ ద్వారా భౌతికంగా అవగాహన కల్పించే కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పటల్ సంఖ్య కూడా 2,513 వరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తరించిందన్నారు. గతంలో నిర్వహిం చిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రిఫరల్ కేసులను ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు కొత్త ఫీచర్స్‌తో రూపొందించిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను వారు పంపిణీ చేశారు. ఎస్‌పి ఎస్.శ్రీధర్, ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణరావు, ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలముని కుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, డిసిహెచ్ఎస్ పద్మశ్రీరాణి, డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు పాల్గొన్నారు.

నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న కలెక్టర్

నేరాలు ఘోరాలు

గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

లంకలోకి పశువులతో గోదావరి నది దాటుతుండగా ఒక వ్యక్తి గల్లంతయి మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన గద్దె నాగరాజు (54) తన గేదెలను ప్రతిరోజు వెంటబెట్టుకుని గోదావరి నది దాటి పేరవరం లంకలోనికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తూ ఉంటాడు. ఆదివారం ఎప్పటిలాగే తన పశువులతో గోదావరి నది దాటుతుండగా ప్రమాదవశాస్తు మునిగి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా నాగరాజు మృతదేహం లభ్యమయ్యింది. నాగరాజు అల్లుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

చోరీ కేసులో వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

ఉంద్రాజవరంలో కేబుల్ వైర్ చోరీ కేసులో పాత నేరస్తుడైన చాలా మహేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ, సిబ్బందితో కలిసి ఉంద్రాజవరం ఆర్‌కె కాలనీలో అతనిని అరెస్టు చేశామన్నారు. అతని నుంచి కాపర్ వైరు, రూ.15వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. నిందితుని తణుకు సబ్ జైలుకు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.రామారావు, సిబ్బంది, కొవ్వూరు డిఎస్‌పి వర్మ అభినందించారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఉపాధ్యాయుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి-అమలాపురం

తమ సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న సమ్మెపై ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యాన డిఆర్‌ఒకు సోమవారం నోటీసు అందజేశారు. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని, పిఎఫ్, ఎపిజిఎల్ఐ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, పిఆర్‌సి ఎరియర్లు, పిఆర్‌సి ముందు కాలం నాటి డిఎ ఎరియర్లు వెంటనే చెల్లించాలనే డిమాండ్లతో సంఘం రాష్ట్ర కమిటీ పోరాటానికి పిలుపు ఇచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పివిఆర్, ప్రధాన కార్యదర్శి ఎం.టివి సుబ్బారావు, జిల్లా గౌరవాధ్యక్షుడు బేతినీడి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు పెన్నాడ శ్రీనివాస్, దుర్గాప్రసాద్, కె.శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్‌బికెను ప్రారంభిస్తున్న సర్పంచ్ బొండాడ నాగమణి

రైతులకు చేరువగా సంక్షేమం

ప్రజాశక్తి - పి.గన్నవరం

సంక్షేమ పథకాలు రైతుల ముంగిట అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పి.గన్నవరంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ బొండాడ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపిపి, సర్పంచ్, ఎంపిటిసిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గనిశెట్టి నాగమణి, ఎంపిడిఒ భారతి, ఎ.సాయిరాం, దొమ్మేటి దుర్గారావు పాల్గొన్నారు.

48 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కొమరగిరి గ్రామ పంచాయితీ వద్ద సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వరసాల విజయ చాముండేశ్వరి సమక్షంలో పంచాయితీ సెక్రటరీ ఎస్ఎస్.ఫణికుమార్ పర్యవేక్షణలో కపిలేశ్వరపురం ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సౌజన్యంతో 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరసాల సూర్యనారాయణ, విజన్ కో ఆర్డినేటర్ జి.సురేంద్ర, టెక్నీషియన్ సుమణి పాల్గొన్నారు.

వెలగతోడు కాలనీలో డ్రైన్ పనులు

బిసి కాలనీలో డ్రెయినేజీల నిర్మాణం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని వెలగతోడులో బిసి కాలనీలో డ్రెయిన్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రూ.11.30 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో కాలనీలోని ఐదు వీధుల్లో డ్రెన్లను అధికారులు నిర్మిస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేస్తామని ఆర్‌డబ్లుఎస్ ఇఇ భాగ్యరాజు తెలిపారు. డ్రెన్ల నిర్మాణంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యానాం వార్తలు

ఘనంగా షష్టి వేడుకలు..

ప్రజాశక్తి - యానాం

యానాంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యానంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తెల్లవారుజామున నాలుగు గంటలకు సహస్రనామార్చన అనంతరం భక్తులకు దివ్యదర్శనం, తీర్థ మహోత్సవం జరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయం వెలుపల బారులు తీరారు. కనకాలపేట, గణపతి నగర్‌లో వేంచేసియున్న వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త కవల గణపతి రావు ఆయనను ఘనంగా సత్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కవల కోటేశ్వరరావు, కవల తిరుమల నాయుడు, కోన వెంకన్న, కోరుకొండ గంగరాజు, కొప్పిశెట్టి వెంకన్న, బంధన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రక్షా హరికృష్ణకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

యానాం మాజీ ఎంఎల్ఎ రక్షా హరికృష్ణ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఇన్‌ఛార్జ్ ఆర్ఎఒ, టౌన్ ప్లానింగ్ అధికారి నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రక్షా ఆంజనేయులు, రక్షా శ్రీకాంత్, చెక్కల అరుణ్ కుమార్, కొల్లు ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పెంపు

ప్రజాశక్తి - యానాం

యానాంలో చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థినీ, విద్యార్థులకు 2023-24కి సంబంధించి ఫ్రెష్, రెన్యూయల్ స్కాలర్‌షిప్ పొందడానికి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31వ తేదీ వరకు గడవు పొడిగించినట్లు ఆది ద్రావిడ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ అధికారి రేకాడి కృష్ణమూర్తి సోమవారం ఓ ప్రకటలో తెలిపారు. పిఎఫ్ఎంఎస్ ద్వారా స్కాలర్‌షిప్ అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయడానికి విద్యార్థులు తమ బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన బ్యాంకులో ఆధార్, ఎన్‌పిసిఐను ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

20 నుంచి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యాశాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ నెల 20 నుంచి సమ్మె చేపట్టనున్నారు. తమ సమ్మె సహకరించాలని కోరుతూ సోమవారం ఉపాధ్యాయ సంఘాలు, విద్యా శాఖదికారులను కలిచి వినతిపత్రాలు ఇచ్చారు. పలు సమస్యలు పరిస్కారం కోరుతూ ఈ నెల 16 నుంచి 19 వరకూ పెన్ డౌన్ చేపట్టామన్నారు. అయినా తమ సమస్యలు పరిష్కరించకపోవడంతో సమ్మె బాట పట్టినట్టు చెప్పారు. సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై.మధు, నాసర్ మొహిద, వి.హేమలత, కె.చంద్రావతి, జి.జ్యోతి, బిఎల్.పూర్ణ, కె.కృష్ణాజీ, కె.సుశీల, హిమబింద పాల్గొన్నారు.

సహాయక సంఘాల సభ్యులకు ఆటోలు

ప్రజాశక్తి-అమలాపురం

ఆటోలను అందజేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ చిట్టిబాబు

పదిమంది మహిళా లబ్ధిదారులకు రూ.31,16,093 విలువైన పది ఆటోలను సోమవారం కలెక్టర్ అందజేశారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఉన్నతి మహిళా శక్తి కార్యక్రమం ద్వారా కలెక్టరేట్‌లో వీటిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత సామాజిక సమానత్వం పాటించే ప్రక్రియలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వీటిని పంపిణీ చేస్తోందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్‌లో మహిళల జీవనోపాధి కోసం ఆటోలను సబ్సిడీపై అందిస్తున్నట్టు చెప్పారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో అమలాపురం మండలానికి చెందిన అంబేద్కర్ సంఘం సభ్యురాలు జల్లి దమయంతి, అల్లవరం మండలం జ్యోతి గ్రూప్ సభ్యురాలు నాగవరపు వరలక్ష్మి, పి.గన్నవరం మండలానికి చెందిన శాంతి గ్రూపు సభ్యురాలు కె.సత్యవతి, రామచంద్రపురం మండలానికి చెందిన ఝాన్సీ గ్రూపు సభ్యురాలు ఎస్.ప్రశాంతి, మామిడికుదురు మండలానికి చెందిన అక్షర గ్రూప్ సభ్యురాలు కె.సునీతారావు, ఆత్రేయపురం మండలానికి చెందిన భాగ్యలక్ష్మి గ్రూప్ సభ్యురాలు ఎం.వరలక్ష్మి కపిలేశ్వరం మండలానికి చెందిన దేవ దీవెన గ్రూపు సభ్యురాలు బి.పావని, కపిలేశ్వరం మండలానికి చెందిన శ్రీమల్లేశ్వరి గ్రూపు సభ్యురాలు ఆర్.సూర్యక్రాంతి, అయినవిల్లి మండలానికి చెందిన బాబా గ్రూప్ సభ్యురాలు టి.ప్రశాంతి, రావులపాలెం మండలానికి చెందిన థామస్ గ్రూప్ సభ్యురాలు వి.విజయ్ కుమారికి ఈ ఆటోలను అందించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, డిఆర్‌డిఎ పీడీ వి.శివ శంకర్ ప్రసాద్, ఎపిడి ఎంఎం జిలానీ, ఫైనాన్స్ డిపిఎం విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

ఉద్యోగ భద్రత కోసం ఫీల్డ్ అసిస్టెంట్ల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్లు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పరంధామయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడారు. 17 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులు, పేదలకు పని కల్పిస్తూ ప్రభుత్వానికి మంచి సేవలందిస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు అరకొర జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని నిబంధనలు ఎపిలో పెట్టడం వల్ల ఇచ్చే జీతం కూడా రావడం లేదన్నారు. నెలకు రూ.5, 6 వేలు మాత్రమే వస్తోందన్నారు. ఈ జీతాలతో తమ కుటుంబాలను ఏవిధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మండలాల్లోనే బదిలీ చేయాలని, ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.ఆగస్టిన్ అధ్యక్షత వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి పి.గణేష్, కోశాధికారి వెంగళరావు, ఉపాధ్యక్షుడు కె.సురేష్, ఐ.నాగరాజు, ఎం.శ్రీనివాస్, పల్లయ్య, అచ్చిబాబు, వెంకటరమణ, బి.శివకృష్ణ, శ్యామ్, రమేష్, బి.సత్యనారాయణ, ఆంజనేయులు, ఎ.శ్రీనివాస్, ఎస్.సత్య, తాతాజీ, నాగేంద్ర ప్రసాద్, వెంకటేశ్వరరావు, మణికంఠ పాల్గొన్నారు.

పచ్చని చెట్లపై అక్రమార్కుల కన్ను

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పచ్చదనాన్ని పెంపొందించి భూతాపం తగ్గించేందుకు అధికార యంత్రాంగం రూ.లక్షలాది వ్యయం చేసి మొక్కలు నాటుతుంటే మరోపక్క ఇష్టానుసారంగా భారీ వక్షాలను సైతం కనుమరుగు చేస్తున్నారు. మండలంలోని బొబ్బర్లంక నుంచి అమలాపురం వెళ్లే ఆర్ అండ్ బి రహదారిని ఆనుకుని రోడ్డుకు ఇరువైపులా పచ్చని చెట్లతో ఆహ్లాద వాతావరణాన్ని తలపిస్తుంది. రావులపాలెం నుంచి రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు వెళ్లే వాహనచోదకులు లొల్ల లాకుల అందాలను చెట్ల నీడలో ఆహ్లాదకర వాతావరణంలో ప్రకతిని ఆస్వాదిస్తూ ప్రయాణిస్తుంటారు. ఇటీవల కాలంలో ఆత్రేయపురం రేవు నుంచి ఉచ్చిలి రేవు వరకు మధ్య డెల్టా కాలువలో బోటు షికారు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పడవ పోటీలు నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆత్రేయపురం రేవు నుంచి ఉచ్చిలి వరకు రోడ్డు చెంతనే ఉన్న చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా తొలగిస్తున్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారి పట్టించుకోకపోవడం శోచనీయం. పచ్చదనం కనుమరుగై భూతాపం పెరిగిపోయి శీతాకాలం సైతం పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకుని పచ్చదనం కనుమరుగవకుండా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రకతి ప్రేమికులు కోరుకున్నారు.

ఉచ్చిలి వద్ద చెట్లను నరికేసిన అక్రమార్కులు

భైరవస్వామి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

కుటుంబాన్ని పరామర్శిస్తున్న రమణారావు

ఉప్పలగుప్తం పంచాయితీ పేరాయిచెరువులో ఇటీవల మరణించిన పెయ్యల భైరవస్వామి కుటుంబాన్ని సోమవారం వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. భైరవస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతుని భార్య వెంకాయమ్మ, కుమారుడు స్వామినాయుడు కుటుంబ సభ్యులను రమణారావు పరామర్శించారు. గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, కుంచే అర్జున్, పోలినాటి భీమేష్ ,దోనిపాటి రాంబాబు, పడమట జాన్, పెయ్యల బాలయోగి, పరమట శ్రీను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకుడు బాలవిజయారావు

యువగళం సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

ఈ నెల 20న జరిగే టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం ముగింపు సభను విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఎస్‌సి సెల్ విభాగం పిలుపునిచ్చింది. పుల్లేటికుర్రు వైశ్య కల్యాణ మండపంలో సోమవారం చిన్నం బాలవిజయరావు ఆధ్వర్యాన గుమ్మడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిత్వం కష్టపడి పని చేసిన సీనియర్ కార్యకర్తకే కేటాయించాలని సమావేశంలో వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో నేదునూరి వీర్రాజు, బడుగు భాస్కర జోగేష్, కిషోర్, అన్నవరం, తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

అమలాపురం పట్టణం, గొల్లగూడెం ప్రాంతానికి చెందిన **షేక్ సమీనా కౌసర్,** తండ్రి: ఖాజా అను నేను తెలియజేయునది ఏమనగా, ఇంతవరకు నా పేరును **షేక్ షామీనా కౌసర్,** తండ్రి: ఖాజా గా పిలవబడగా, ఇకపై నా పేరు **షేక్ సమీనా కౌసర్** గా మార్పు చేయడమైనది. కాబట్టి యావన్మంది గమనించవలసిందిగా కోరుచున్నాను.

షేక్ సమీనా కౌసర్
తండ్రి: ఖాజా
డోర్ నెం. 5-7-49, గొల్లగూడెం
మారుతి నగర్, అమలాపురం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9701153060

ప్రకటన

కీ॥శే॥ కొల్లి రామాయమ్మ (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, అన్నంపల్లి పంచాయతి, చింతపల్లి లంక గ్రామ కాపురస్తురాలు కొల్లి రామాయమ్మ, భర్త: నారాయణమూర్తి (లేటు) వారి కోడలు కొల్లి లక్ష్మి, భర్త: వెంకటేశ్వరరావు (లేటు) వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా అత్తమ్మ కొల్లి రామాయమ్మ చింతపల్లి లంక గ్రామంలో మా ఇంటి వద్ద ది. 11-5-2002 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: కొల్లి లక్ష్మి
భర్త: నారాయణమూర్తి (లేటు), డోర్ నెం. 4-157, చింతపల్లి లంక, అన్నంపల్లి, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్: 95025 12888

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ఏడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 185/2023
O.S. 516/2018

బిట్వీన్:
మంగా సుబ్బారావు -పిటీషనరు
మరియు
చిలకపూడి వెంకట సత్య విశ్వేశ్వరరావు మరియు ఇతరులు -రెస్పాండెట్లు
మూడవ రెస్పాండెంటు:
గుజ్జాట దుర్గాదేవి, W/o. ఏసుబాబు, హిందువు, వయస్సు 40 సం॥లు, డో.నెం. 1-86, పైకొట్టూరు గ్రామం, రామేశ్వరం, పెదపూడి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషను గ్రంధములో మూడవ రెస్పాండెంటు అయిన మీకు నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపించినను నోటీసు తీసుకొనక మీరు కాలయాపన చేయుచున్నారు. కావున ది. 22-12-2023వ తేదీన మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు వాయిదా అయివున్నది. కావున **ది. 22-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు పై కోర్టు నందు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పి.వి.రాఘవరావు
రాజమండ్రి **పి.డి.దివాకర్**
17-12-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.11-14-1, ఫస్ట్ ఫ్లోర్, ఎమ్.యు.టవర్స్, బాలత్రిపుర సుందరి గుడి రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001,
ఫోన్: 0884-2377898, 7625079148, ఇ-మెయిల్: kakinada@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి,
1. **శ్రీ పొన్నమండ రామ కృష్ణ (దరఖాస్తుదారు),** డి.నెం.70-7-3/జి, గ్రౌండ్ ఫ్లోర్, సిద్ధార్థ నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533005.
2. **శ్రీమతి పొన్నమండ అనిత లక్ష్మి (సహ-ఋణగ్రహీత),** డి.నెం.70-7-3/జి, గ్రౌండ్ ఫ్లోర్, సిద్ధార్థ నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533005.
3. **శ్రీ నందికొల్ల శ్యామ రాజు (హామీదారు),** డి.నెం.70-19-106/13, జయప్రకాష్ నగర్, గోదారిగుంట, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533003.

మీలో నెం.1 & 2 వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **కాకినాడ బ్రాంచి** నుండి హౌసింగ్ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది. 01.12.2023 నాటికి రూ. 20,50,465/- (అక్షరాల ఇరవై లక్షల యాభై వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా ఆస్తి వివరములు

ప్రస్తుతం కాకినాడ జిల్లా, మునుపటి తూర్పు గోదావరి జిల్లా, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్, రమణయ్యపేట గ్రామం & గ్రామ పంచాయితీ, సిద్ధార్థ నగర్, ఆర్ఎస్ నెం. 127/2, ఎల్‌పి నెం.230/62లో మొత్తం 122.41 చ॥గ॥లు లేదా 102.35 చ॥మీ॥లు స్థలం నందు 26.51 చ॥గ॥లు లేదా 22.16 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు వాటా కలిగి, బిల్టప్ ఏరియా 580 చ॥అ॥లు నందు అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.70-7-3/జితో ఉన్న రెసిడెన్సియల్ ఫ్లాట్ యావత్తు ఆస్తి హద్దులు: **స్థలం హద్దులు : తూర్పు** : వితనాల విజయ కుమారి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : 50 అడుగుల వెడల్పు గల రోడ్, **పడమర** : శ్రీ కె. మురళి మనోహర్ మరియు కె. రామ మూర్తి గార్లకు చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఇతరుల స్థలం.
రెసిడెన్సియల్ గ్రౌండ్ ఫ్లోర్ నకు హద్దులు : తూర్పు : మెట్లు & గ్రౌండ్ పార్కింగ్, **దక్షిణం** : బహిరంగ స్థలం, **పడమర** : బహిరంగ స్థలం, **ఉత్తరం** : బహిరంగ స్థలం.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు రిజిష్టర్ పోస్ట్ ద్వారా నెం. 1 & 2 లకు పంపబడినది, సదరు నోటీసు మీచే స్వీకరింపబడక మాకు తిరిగి వచ్చినది. కావున సదరు పై చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ చెప్పబడిన రుణగ్రహీత(లు) యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఈ దిగువ సంతకందారునిచే తగు ఆదేశములు జారీ చేయటమైనది. అందువలన ఈ పత్రికా ప్రచురణ చేయవలసి వచ్చినది. రుణము మంజూరు చేయు నియమములు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ రుణఖాతా **తేది. 29-11-2023 నాడు నిరర్ధక ఆస్తిగా** ఎన్.హెచ్.బి వారి మార్గనిర్దేశ్యముల ప్రకారం వర్గీకరించబడినది. కావున పైన చెప్పిన బకాయి మొత్తములను మరియు **తేది. 01.12.2023** నాటి నుండి వడ్డీతో కలిపి, ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లింపు చేయవలసినదిగా మిమ్ములను కోరడమైనది. అట్లు మీరు విఫలమైన ఎడల, ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన హామీ ఆస్తి పై తగు చర్యలు తీసికొనుట ఆవశ్యకమగును. తదుపరి పై సదరు చట్టం యొక్క సెక్షన్ 13 నందలి సబ్-సెక్షను (8) తో గల ప్రొవిజన్స్ ప్రకారం ఋణగ్రహీత(లు) హామీదారులు తమ సెక్యూర్డ్ ఎసెట్స్ విమోచన కొరకు లభించు కాలపరిమితిని పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 18.12.2023 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : కాకినాడ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

ఘనంగా సుబ్రహ్మణ్యం షష్టి

ప్రజాశక్తి -మామిడికుదురు, కొత్తపేట

బి.దొడ్డవరం, పెదపట్నం, పాశర్లపూడి బాడవ, పాశర్లపూడిలంక, లూటుకుర్రు, అప్పనపల్లి, మామిడికుదురు గ్రామాల్లో సుబ్రహ్మణ్యేశ్వ స్వామి ఆలయాల్లో షష్టి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకుని పూలు, పడగలు సమర్పించారు. పెద్ద ఎత్తున జనం తరలి రావడంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి.

కొత్తపేటలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వ స్వామి కల్యాణోత్సవాలను సోమవారం కొత్తపేట నియోజకవర్గంలో వాడ వాడలా ఘనంగా నిర్వహించారు భక్తులు వేకువ జామున నుంచే ఆలయాలకు చేరుకొని స్వామిని దర్శించుకుని పూలు పడగలు సమర్పించుకున్నారు పెద్ద ఎత్తున జనం తరలి రావడంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి.

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అ॥ జూ॥ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 83/2022
వాది: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, కొవ్వూరు
ప్రతివాద్దు:
Kantamaneni Mounika and Others
To:
1. Kantamaneni Mounika, D/o. Sudhakar Babu, Door No. 15-7-2, Bapuji Nagar, Kovvur.

పై నెంబరు దావాను వాది మీ వగైరాలపై దావా బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసి సదరు పై నెంబరు దావాలో దావా సమనులు మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు పంపినను మీకు అమలు కానందున పేపరులో ప్రచురణ చేయవలసినదిగా ఆర్డరు వేసివున్నారు. కావున పై నెంబరు దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల **మీరు ది. 21-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలంగా మీకు తెలియపర్చడమయినది.

MADDIPATI SRINIVAS, Advocate
Kovvur, Cell: 93466 50165

In the Court of the Senior Civil Judge, Pithapuram
I.P. 8/2023
Between:
Ganta Venkata Ramana ***...Petitioner***
AND
Surisetti Pravan Kumar & Others ***...Respondents***
Respondent Address:
R-16: Merukuri Lingam, S/o. Trinadh, aged 54 years, D.No. 1-48-24, Markondaraju peta, Tuni.
R-17: Tadi Manga, W/o. Srinivasa Rao, aged 48 years, Finance Business, D.No. 2-61-49, Kantipati vari Garuku, Tuni.
R-20: Veera Naidu, S/o. Ramarao, aged 58 years, Pan Shop, D.No. 1-49-52, Opp. RTC Complex, Yalamanchili.
R-21: Yagi Nani, S/o. Manga Rao, aged 38 years, Finance Business, D.No. 1-68-42, Sivalayam Street, Tuni.
R-22: Papakayala Sri Ramya, W/o. Naveen, aged 23 years, House wife, D>No. 2-64-45, Lingala Colony, Payakarao peta, Anakapalli.
R-25: Papakayala Chakravarthi, S/o. Mohan, aged 35 years, D.No. 1-72-48, Finance Business, Tuni.

పై నెంబరులో గల పిటీషన్‌లో R16, R17, R20, R21, R22, R25 వరకు రెస్పాండెంట్‌కు నోటీసులు పోస్టు ద్వారా ఎన్ని పర్యాయములు పంపినను ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా నిరాకరించుచున్నారు. కావున కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు 16, 17, 20, 21, 22, 25 రెస్పాండెంట్లు **ది. 21-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల 16, 17, 20, 21, 22, 25 రెస్పాండెంట్లు పరోక్షమున ఈ పిటీషను తీర్మానించబడును.

M.A.L.SARASWATHI
Advocate, Peddauram
CEll: 9989614488

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 2వ అదనపు జుడీషియల్ 1వ క్లాసు మేజిస్ట్రేట్, కొవ్వూరు వారి కోర్టులో
O.S. No. 60/2023
1. శ్రీ కారుపాటి సాయి ధనకుమార్ -వాది
Vs
1. శ్రీమతి కొప్పుల శ్రావని -ప్రతివాది

వాది పై నంబరు దావా ప్రతివాదిపై దావా షెడ్యూలు దాఖలా ఆస్తి స్వాధీనం కొరకు ప్రతివాదిపై దాఖలు చేయటమైనది. ప్రతివాదికి పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపుతున్నప్పటికీ అందలి విషయములు తెలుసుకుని ఏదో కారణం చెప్పి కావాలని నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు ప్రతివాదిపై అమలు జరగవలసిన నోటీసులు పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు వాదికి అనుమతి జారీ చేసినారు. కనుక ప్రతివాది పై నంబరు O.S. No. 60/2023 దావాలో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని **ది. 24-01-2024వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరమలు ఏమైనా వున్న యెడల తెలియచేయవలెనని, లేని ఎడల ప్రతివాదిపై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

దావా షెడ్యూలు ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, శ్రీ కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన ఇసుకపట్ల పంగిడి పంచాయితీ ఏరియాలోని ఇసుకపట్ల పంగిడి గ్రామం తాలూకా జిరాయితీ మెరక రివిజన్ సర్వే నెం. 146/2డి రు య. 2-13ట్లు భూమిలో తూర్పు వైపు య. 1-20ట్లు భూమిలో తూర్పు వైపు య. 1-00 ట్లు భూమికి డివిజన్ ప్రకారం రివిజన్ సర్వే నెం. 146/2డి2 రు దాఖలా య. 1-00 ట్లు లేక చ॥గ॥ 4840లు భూమికి హద్దులు.

తూర్పు: తుమ్మల సురేష్‌రెడ్డి గారి భూమి.
దక్షిణం: వీరమళ్ళ వెంకట్రావు, కోమటి కృష్ణ గార్ల భూమి.
పడమర: పరిమి హరిచరణ్ గారి భూమి.
ఉత్తరం: తోట కన్నారావు గారి భూమి.
By Order dt. 15-12-2023

నిమ్మగడ్డ పుల్లారావు, న్యాయవాది
కొవ్వూరు, సెల్: 79979 45148